ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -169 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 11 ఏప్రిల్ 2025

పన్నుల వసూళ్లు సజావుగా సాగాలి

అప్పడే అభివృద్ధి పనులకు ఆటంకం రాదు

-మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచన

2లో

చంద్రబాబు హామీలు విస్మరించి

అబద్దాలతో కాలక్షేపం

- మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం
- మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన
- జగన్ 2. పాలన కోసం ప్రజలు ఎదురుచూపు
- పాత బీహార్‌లో ఏపి తయారయ్యింది..
- రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది
- కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్

అమరావతి, ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:

ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు..

వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు

టిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్

టీడీపీ అధిష్ఠానం ఆదేశాలతో కిరణ్ పై పోలీసులకు ఫిర్యాదు

లొకేషన్ ఆధారంగా ఇబ్రహీంపట్నంలో కిరణ్ ను అరెస్ట్ చేసిన పోలీసులు

దురుద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేయలేదన్న కిరణ్

2లో

నేడు ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు

కడప,ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి: ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది..మిగతాది 2లో...

సంస్థల పనులు మొదలయితేనే

లక్ష్యం చేరినట్లు

- ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు

అమరావతిఏప్రిల్10ఆంధ్ర ప్రగతి: రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంస్థలు ఉత్పత్తి మొదలు పెడితేనే లక్ష్యం చేరినట్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆయా సంస్థలు త్వరగా పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. మంత్రులు లోకేశ్, టీ-జీ భరత్, అనగాని సత్యప్రసాద్, సుభాష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటు-ప్రతిపాదనలపై చర్చించిన సీఎం.. వాటికి ఆమోదం తెలిపారు. మిగతాది 2లో...

పరారీలో కాకాణి

లుకౌట్ నోటీసు జారీ

- క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, రవాణా కేసు
- మూడుసార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరుకాని కాకాణి
- దేశం విడిచి వెళ్లకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు

అమరావతిఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, అక్రమ రవాణా, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగం వ్యవహారంలో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ పై కేసు నమోదయింది. రూ. 250 కోట్లకు పైగా విలువ చేసే క్వార్ట్జ్, పల్సపర్ ను విదేశాలకు ఎగుమతి చేశారనే విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన హాజరుకాలేదు.

మిగతాది 2లో...

ముంబై పేలుళ్ల నిందితుడు తహవ్వుర్ రాణా

భారత్‌కు అప్పగింత..

రాణాను భారత్‌కు రప్పించడంలో దయాన్ కృష్ణన్ కీలక పాత్ర

2010 నుంచి ముంబై దాడుల కేసును వాదిస్తున్న దయాన్ కృష్ణన్

దయాన్ వాదనలతో ఏకీభవిస్తూ రెండేళ్ల క్రితం అమెరికా కోర్టు తీర్పు

ఈ తీర్పును సమర్థించిన అమెరికా అత్యున్నత న్యాయస్థానం

ముంబై ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి: ముంబై పేలుళ్ల ప్రధాన నిందితుడు తహవ్వుర్ రాణాను అమెరికా నుండి విజయవంతంగా భారత్‌కు తీసుకురావడంలో సీనియర్ న్యాయవాది దయాన్ కృష్ణన్ కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం దయాన్ కృష్ణన్ పేరు దేశవ్యాప్తంగా మారుమోగుతోంది. అమెరికా న్యాయస్థానంలో భారత ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించి తహవ్వుర్‌ను మన దేశానికి రప్పించడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు.మిగతాది 2లో...

యంగ్ ఇండియా నా బ్రాండ్..!

ఒక్కొక్కరిదీ ఒక్కో బ్రాండ్ సైనిక స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ విద్యారంగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శకుస్థాపనలో రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి: ఒక్కొక్కరికి ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంటుందని...తన బ్రాండ్ యంగ్ ఇండియా అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.మిగతాది 2లో...

ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం

-పోలీసులను తిట్టి విమర్శలపాలు

6లో

చంద్రబాబు హామీలు విస్మరించి అబద్ధాలతో కాలక్షేపం

అమరావతిఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:
సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం
షాపులు, బెల్టుషాపులు యధేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ-సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరపున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

యంగ్ ఇండియా నా బ్రాండ్..!

(మొదటి పేజీ తరువాయి)
గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీలకు పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండి పోయారని అన్నారు. ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు.
రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచుకుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ-ని ఏర్పాటు- చేసుకున్నామన్నారు. ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు- చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజక వర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందని అన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి... ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు- కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ.100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీసుకున్న నిర్ణయాలే చరిత్రలో నిలిచి పోతాయి.. ఎవరికి నచ్చినా నచ్చకపోయినా.. పీవీ సంస్కరణలు గుర్తించాల్సిందే.. అధికారులకు విజ్ఞప్తి.. మేము విధివిధానాలు సృష్టిస్తాం.. దాన్ని అమలు చేయాల్సింది మీరు.. నా బ్రాండ్ యంగ్ ఇండియా..అన్నారు. యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం.. ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉంటుంది.. నా బ్రాండ్ యంగ్ ఇండియా అని తెలిపారు. సౌత్ కొరియా ఒక చిన్న స్పోర్ట్స్ యూనివర్సిటీ దేశ ఖ్యాతిని పెంచింది.. ఇంత పెద్ద దేశంలో ఒలంపిక్స్ లో చిన్న మెడల్ కూడా రాలేదు.. ఇంజనీరింగ్ పట్టా తీసుకుని పోతే.. తల్లిదండ్రులకు సంతోషం.. ఉద్యోగాల కోసం కంపెనీలకు పోతే.. అప్లికేషన్ కూడా నింపలేని పరిస్థితి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీనీ బెస్ట్ యూనివర్సిటీగా రూపొందిస్తాం.. రాజకీయ ఆలోచనలు చేయలేదు స్కిల్ యూనివర్సిటీలో.. సక్సెస్ ఉన్న కంపెనీలు ఇందులో భాగస్వామ్యం అయ్యాయి.. యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీలో చేరిన వాళ్ళకి 100 శాతంఉద్యోగాలు వచ్చాయి.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ-లో కూడా పెద్ద కంపెనీలు పోటీ- పడుతున్నాయి.. పోలీసులకు యంగ్ ఇండియా స్కూల్ అత్యంత ముఖ్యమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 16నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని నన్ను కొందరు అడుగుతున్నారు. యంగ్ ఇండియాలో చదువు, ఉపాధే నా బ్రాండ్. కొందరు ఉద్యమ నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారు. దేశానికే దార్శనికుడు పీవీ నరసింహారావు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని స్థాపించాం. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉంది. కేజీ టు- పీజీ వరకు నిధుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రావు. యంగ్ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.100 కోట్లతో కార్పస్ ఫండ్‌ను సమకూర్చుకోవాలి. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా
చూసుకోవాలని రేవంత్‌రెడ్డి తెలిపారు.
ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో కనీస వసతులు లేవు.. ప్రతి నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం.. 25 ఎకరాల్లో స్కూల్.. ప్రతీ స్కూల్ కి 200 కోట్లు-.. విద్యా విధానంలో చిన్న గ్యాప్ ఉంది.. ప్రైవేటు- స్కూల్ లో విద్యార్థులు ఎక్కువ.. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యావంతులు.. కానీ ఇక్కడ చదివే పిల్లలు 18 లక్షల మందే చదువుతున్నారు.. నర్సరీ.. కూడా ప్రభుత్వ స్కూలులో ఏర్పాటు చేయాలని.. ప్లే స్కూల్ పెట్టాలని మా ఆలోచన.. త్వరలోనే అమలులోకి తెస్తాం.. సైనిక్ స్కూల్ తో మనం పోటీ- పడాలని అన్నారు.నేను ఉన్నంత కాలం మీకు నిధులు.. అనుమతులకు లోటు ఉండదని అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లు సజావుగా సాగాలి

విజయవాడ,ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:
పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే అభివృద్ధి ఆగిపోతుందని, చేయాల్సిన పనులు నిలిచిపోతాయని అన్నారు. ఏపీ మున్సిపల్ కమిషనర్ల ఒకరోజు వర్క్ షాపు విజయవాడలో జరిగింది.. వర్క్‌షాప్ కు హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ మునిసిపల్ కమిషనర్లు రెవెన్యూ పై దృష్టిపెట్టాలని అన్నారు.. అలాగే కలెక్షన్లు లేకపోతే ఏమీ చేయలేం అన్నారు.. ఏ మునిసిపాలిటీ- కలెక్షన్ ఆ మునిసిపాలిటీలోనే వినియోగించుకునేలా అవకాశం ఇచ్చారు.. వచ్చే మార్చి నాటికి 80 శాతానికి పైగా కలెక్షన్లు జరిగిపోవాలన్నారు.. కుక్కల స్టెరిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మునిసిపాలిటీ-లు స్వయం పరిపాలన చేయాలి.. కలెక్షన్లు లేనిదే మనం ఏమీ చేయలేం.. 2014-19 మధ్యలో అండర్ అసెస్మెంట్లు రెగ్యులరైజ్ చేయలేదు.. అప్పట్లో రాష్ట ఖజానా బాగానే ఉండేది... ప్రతీ వారం కలెక్షన్ గురించి నేను అడుగుతూనే ఉంటాను.. ట్యాక్స్‌లు కట్టకపోతే కరెంటు- కట్ చేస్తామని స్పష్టం చేశారు..స్వచ్ఛ ఆంధ్ర, మునిసిపాలిటీ-లు 50-50 విధానంలో మెషీన్లు కొనాలి.. రాబోయే రోజుల్లో అంతా మెకనైజ్డ్ విధానాలే... రాబోయే రెండేళ్ళలో మునిసిపల్ బిల్డింగ్ లు కట్టే ఆలోచన లేదన్నారు మంత్రి నారాయణ.. చాలాకాలంగా ఉండిపోయిన చెత్త అక్టోబర్ 2 నాటికి లేకుండా చేయాలి.. ఆఆఇ, ఆఃఌఐ లు కూడా జరగాలి అన్నారు.. కుక్కలకు వేక్సినేషన్ పూర్తిస్థాయిలో జరగాలి.. గుంటూరులో చిన్న పిల్లాడి మరణం చాలా దారుణం.. కుక్కల స్టెరిలైజేషన్ అనేది ప్రధాన అంశంగా మీరు పూర్తి చేయాలి.. వేసవి నీటి ఎద్దడి కష్టం రాకుండా అందరూ చూడాలి... బిందెలు పట్టు-కుని మహిళలు రోడ్ల మీదకు రాకుండా చూడాలి అని
ఆదేశించారు మంత్రి నారాయణ.. ఇక, మున్సిపల్

శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరంలో మునిసిపల్ కమిషనర్లు ఏం చేయాలి అనేది ఇవాళ వర్క్ షాప్ లో ఇవ్వడం జరుగుతుంది.. ఇవాళ ఇచ్చే విధానాల ఆధారంగా మునిసిపల్ కమిషనర్ల రివ్యూ జరుగుతుంది.. నగర జనాభా ఎప్పటికప్పుడు పెరుగుతుంది .. ఆస్థిపన్ను వసూలు చేయడం ప్రధాన టార్గెట్‌గా ఉండాలన్నారు.. వసూలు చేసిన ఆస్థిపన్ను ఆయా మునిసిపాలిటీ-లే వినియోగించుకోవచ్చు.. మార్చి 30 నాటికి 80 శాతంపైగా రెవెన్యూ కలెక్షన్ ఉండాలి అని స్పష్టం చేశారు..

ముంబై పేలుళ్ల నిందితుడు తహవ్వుర్ రాణా

భారత్‌కు అప్పగింత..

(మొదటి పేజీ తరువాయి)
ఢిల్లీ ప్రత్యేక కోర్టులో తహవ్వుర్‌పై జరగనున్న విచారణలో కూడా దయాన్ కృష్ణన్ ఎన్ఐఏ తరఫున వాదనలు వినిపించనున్నారు.సుప్రీంకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న సీనియర్ న్యాయవాది దయాన్ కృష్ణన్ దేశంలో పేరొందిన క్రిమినల్ లాయర్లలో ఒకరుగా ఉన్నారు. నేషనల్ లా స్కూల్ నుంచి 1993లో పట్టా పొందిన ఆయన 1999 నుంచి స్వతహాగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2001లో పార్లమెంటుపై ఉగ్రదాడి, కావేరీ జల వివాదం వంటి కేసుల్లో వాదించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2012లో సంచలనం సృష్టించిన నిర్భయ కేసులో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కూడా వ్యవహరించారు.2010 నుంచి ఆయన ముంబై దాడి కేసును వాదిస్తున్నారు. హెడ్లీ, తహవ్వుర్ రాణాలను అమెరికా నుంచి భారత్‌కు అప్పగించే కేసులకు ఆయన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరిస్తున్నారు. 2014లో ఆయన ఈ కేసుల కోసం నియమితులయ్యారు. తహవ్వుర్ అప్పగింతకు సంబంధించి రెండేళ్ల క్రితం అమెరికా న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చాలా కీలకంగా మారింది. దయాన్ కృష్ణన్ చేసిన వాదనలతో ఏకీభవిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. అప్పగింత విషయంలో ఈ కేసు ఒక కీలక మలుపు తిరిగింది. ఈ తీర్పును అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు

టిడిపి కార్యకర్త కిరణ్ అరెస్ట్

గుంటూరుఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:
వైసీపీ అధినేత జగన్ భార్య వైఎస్ భారతిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సెల్ టవర్ లొకేషన్ ఆధారంగా విజయవాడ ఇబ్రహీంపట్నం వద్ద కిరణ్ ను అదుపులోకి తీసుకున్నారు. భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కిరణ్ పై టీడీపీ అధిష్ఠానం సీరియస్ అయింది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించింది. దీంతో, కిరణ్ పై టీడీపీ నేతలే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కిరణ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల గుడ్డలు ఊడదీస్తానంటూ రామగిరి పర్యటన సందర్భంగా జగన్ హెచ్చరికలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే, భారతి గురించి చేబ్రోలు కిరణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే, ఆ తర్వాత క్షమాపణ చెప్పారు. తన మాటలు ఎవరినైనా బాధించి ఉంటే క్షమించమని కోరుతున్నానని అన్నారు. ఎలాంటి దురుద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేయలేదని... క్షణికావేశంలో మాత్రమే చేశానని చెప్పారు.

పోలీసులు అదుపులో మాజీ ఎంపి గోరంట్ల మాధవ్

చేబ్రోలు కిరణ్‌ను అదుపులోకి తీసుకుంటున్న సమయంలో మంగళగిరి నుంచి గుంటూరుకు తరలిస్తున్న సమయంలో గోరెంట్ల మాధవ్ పోలీసు వాహనాన్ని వెంబడిస్తూ, ఆ వాహనాన్ని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గోరంట్ల మాధవ్ చేయి చేసుకునే ప్రయత్నం, అలాగే ఎస్కార్ట్ వాహనాన్ని అడ్డగించడం వల్ల పోలీసుల విధులకు ఆటంకంగా భావిస్తూ ఆయనపై కేసు నమోదు చేసినట్లు- సమాచారం. ఈ ఘటనతో గుంటూరు జిల్లాలో కొంత ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎంపీ మాధవ్‌ను అరెస్ట్ చేయడం రాజకీయంగా కూడా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ స్పందించారు. యూట్యూబ్ ఛానెల్ లో కిరణ్ మాజీ సిఎం భార్యపై అసభ్యకరంగా మాట్లాడాడని, దీంతో అతన్ని అరెస్టు చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో మొత్తం నాలుగు కేసులు కిరణ్ పై ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం అతడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి రజిని పై కూడా అసభ్యకరమైన పోస్టులు కిరణ్ పెట్టాడని, దానికి సంబంధించి కూడా కేసు నమోదైందని తెలిపారు. అయితే అతడిని ఆరెస్ట్ చేసి వాహనంలో తరలిస్తున్న సమయంలో గోరంట్ల మాధవ్ వెంబడించినట్లు సమాచారం ఉందని, ఈ విషయమై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని తెలిపారు.

సంస్థల పనులు మొదలయితేనే లక్ష్యం చేరినట్లు

(మొదటి పేజీ తరువాయి)
సంస్థల ఏర్పాటు అనంతరం ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ఐటీ- కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు ఉంటాయి. కొత్తగా రాష్ట్రానికి రూ.31,167 కోట్ల పెట్టు-బడులు, 32,633 ఉద్యోగాలు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు జరిగాయి. కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 సమావేశాలు నిర్వహించామని అన్నారు.

పరారీలో కాకాణి ,లుకౌట్ నోటీసు జారీ

(మొదటి పేజీ తరువాయి)
కాకాణి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఆయన క్వాష్ పిటిషన్ ను రెండు వారాలకు వాయిదా వేసింది. ఆయన ఎక్కడున్నారో ఆచూకీ తెలియడం లేదు. కాకాణితో పాటు మరో నలుగురు నిందితులు పరారీలోనే ఉన్నారు. వీరి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ క్రమంలో కాకాణి దేశం విడిచి వెళ్లకుండా పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అన్ని ఎయిర్ పోర్టులు, సీ పోర్టులకు సమాచారం అందించారు.

పోసానికి హైకోర్టులో ఊరట

అమరావతి,ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:: సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఎపి హైకోర్టులో ఊరట లభించింది. పోసానిపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు పోసా నిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. కేసులో అదనంగా 111 సెక్షన్ తో పాటు- మహిళను అసభ్యంగా చిత్రీకరించా రంటూ సెక్షన్లు నమోదు చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసింది. ర÷-లపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

నేడు ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)
సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు- సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కల్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరఫున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు..కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు- వస్త్రాలతో పాటు- ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్ర ప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 11 ఏప్రిల్ 2025

సమ సమాజ నిర్మాణంలో మహాత్మ జ్యోతిబాపూలే కీలక పాత్ర ..!

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10:
భారతదేశంలో స్వేచ్ఛగా మానవులు గడపడానికి జ్యోతిబాపూలే చేసిన కృషి మహోన్నతమైనది. భారతదేశంలో విద్యారంగంలో ఒక విప్లవాన్ని ఆయన తీసుకువచ్చారు. ఆయన జయంతి సందర్భంగా ఆ మహానుభావుడి జీవితాన్ని పరిశీలించినట్లయితే ఆయన యొక్క విశాలమైన ఆలోచనలు మరియు నమ్మకాలను మనమందరము అర్థం చేసుకోవాల్సిన అవసరము నేటి సమాజం పైన ఉన్నది. మహాత్మ జ్యోతిబాపూలే ఏప్రిల్ నెల 11 వ తేదీన 1827 వ సంవత్సరంలో మహారాష్ట్రలో జన్మించారు. ఆయన ఒక్క గొప్ప సామాజిక సంస్కర్త సమాజం హితం కోసం పాటుపడిన ఆలోచనాపరుడు అదేవిధంగా కుల ఆధారిత వివక్షను నిర్మూలించడానికి మరియు విద్య, సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత శిఖరం. 1848వ సంవత్సరంలో పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి దేశంలో మొట్టమొదటి మహిళా పాఠశాలను స్థాపించినారు. కుల ఆధారిత సామాజిక అన్యాయాలను తొలగించడానికి అంకితమైన ఆయన సత్యశోధకు సమాజాన్ని సంస్థను స్థాపించాడు. దీని ద్వారా కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించాడు అట్టడుగు వర్గాలను మరియు దిగువ కులాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసి దార పోశాడు మరియు బలహీన వర్గాల హక్కులు వారి ఆత్మ గౌరవాన్ని సమర్థించింది. సామాజిక సంస్కరణ విద్య పట్ల మహాత్మ పూలే యొక్క అంచలమైన నిబద్ధత అణగారిన వర్గాల సాధికారతకు పునాది వేసింది ఆయన రాసిన సాహిత్య కళాఖండం "గులాంగిరి" (బానిస బతుకులు) బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని ఖండించింది. అదేవిధంగా విద్య లేకుండా తెలివితేటలు పోతాయి, అవగాహన లేకుండా నైతికత పోతుంది. నైతికత లేకుండా అభివృద్ధి పోతుంది. మరియు డబ్బు లేకుండా శూద్రుడు నాశనం అవుతాడు అందుకే విద్య ముఖ్య మన్నాడు. మహాత్మ పూలే కాలంలోనే అనేకమంది విద్యావేత్తలు కార్యకర్తలు సామాజిక సంస్కర్తలు ఆయన చేసిన కృషిని మరియు సహకారాన్ని గుర్తించి విలువైనదిగా భావించారు. ఆయన ఆలోచనలకు మద్దతు ఇచ్చిన వారు సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహించడంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడడంలో మరియు సార్వత్రిక విద్య కోసం ప్రచారం చేయడంలో ఆయన చేసిన కృషికి గౌరవించారు మరియు ఆయనను ఆరాధించారు.

అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు, మహిళోద్ధరణకు, కృషిచేసిన మహాత్ముడు జ్యోతిబా మహాత్మ పూలే

దేశంలో దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందడానికి 1873 సంవత్సరంలో సెప్టెంబర్ నెల 24 వ తారీఖున సత్యశోధకు సమాజం ఏర్పాటు చేశాడు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన సంఘములో అన్ని మతాలు కులాల ప్రజలు కూడా చేరవచ్చు. అదేవిధంగా సామాజిక సంస్కరణ ఉద్యమంలో మహాత్మ పూలే ఒక ముఖ్యమైన గొప్ప వ్యక్తిగా ప్రకటించబడ్డాడు మరొక ముఖ్య విషయం ఏమిటంటే ఆనాటి చీకటి రోజులలో అంటరానితనము, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు విశేషంగా కృషి చేశారు. మహాత్మ పూలే ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళ విద్యకు మార్గదర్శకురాలు. ఆనాటి రోజుల్లో దళిత బహుజనులకు అణగారిన వర్గాలకు చదువు లేదు. బడులకు, ఊరికి దూరంగా ఘోరమైన జీవితములో కొట్టుమిట్టాడుతున్న వారిని సమాజానికి దగ్గరగా తీసుకొని, తక్కువ కులాల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందారు మహాసభ పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 వ సంవత్సరంలో పూణేలో ప్రారంభించారు. మరియు వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశంలో బాలికల కోసం పాఠశాలను ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ప్రథములు. విద్య యొక్క ప్రాముఖ్యత తీలుసుకొని సమర్థించిన మొదటి సంస్కర్త ప్రథమ సామాజిక తత్వవేత్త ఆయనే.

దేశం అనే దేహానికి శూద్రులు ప్రాణం! రక్తనాళాలలాంటి వాళ్లు అని చాటిచెప్పిన మహాత్ముడు "మహాత్మ పూలే"

సంఘ సేవకుడు ఉద్యమకారుడు సామాజిక తత్వవేత్త మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 సంవత్సరంలో ఏప్రిల్ 11 వ తారీఖున జ్యోతిరావు గోవిందరావు పూలే జన్మించాడు. ఆయన తండ్రి గోవిందరావు. మొదట్లో కూరగాయల వ్యాపారం చేసేవారు. కాల గ్రామీణ తీసుకో పరిపాలన కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారి ఇంటిపేరు పూలే గా మార్పు చెందినది. మహాత్మ జ్యోతిరావు పూలే కు సంవత్సరం వయసు రాకుండానే తన తల్లి తనువు చాలించింది ఆయన రెండు సంవత్సరాల వయసులో పూలే ఒక మరాఠీ పాఠశాలలో ప్రాథమిక విద్య నభ్యసించాడు మధ్యలో చదువు మానేసి వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉండేవాడు. అతి తక్కువ కాలం పాఠశాలకు వెళ్లినప్పటికీ జ్యోతిబాపూలేకు పుస్తక పట్టణము పట్ల ఆసక్తి ఎక్కువగా ఉండేది. ప్రతిరోజు నిద్రకు ఉపక్రమించే ముందు లాంతరు వెలుతురులో చదువుకునేవాడు. అయితే జ్యోతిరావుకు చదువు పట్ల ఆసక్తిని గమనించిన ఒక ముస్లిం మైనార్టీ ఉపాధ్యాయుడు ఇంటి ప్రక్కనే ఉండే ఒక క్రైస్తవ పెద్దమనిషి జ్యోతిరావు తండ్రిని ఒప్పించి ఆయన విద్యాభ్యాసం కొనసాగేలా సహాయం చేశారు ఆ రోజుల్లో 1841 సంవత్సరంలో స్కాటిస్ మిషన్ పూణేలో నడుపుతున్న పాఠశాలలో చేర్పించాడు. ఆ రోజులలో సదాశివ ఖిల్లాల్ గోవిందు అనే బ్రాహ్మణునితో పూలే కి పరిచయం ఏర్పడి జీవితకాల స్నేహంగా మారింది. చిన్నప్పుడే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించాడు. ఆయనకు చిన్నప్పటి నుంచే శివాజీ అంటే అభిమానం ఎక్కువ, జార్జ్ వాషింగ్టన్ల జీవిత చరిత్రలు ప్రభావితం చేయడం నే కాకుండా థామస్ పైనే రచించిన మానవ హక్కుల పుస్తకం కూడా ప్రభావితం చేసింది ఆయనకు నాయకత్వ లక్షణాలు పెరిగాయి పై వారి ఆలోచనలు ప్రభావితం చేసింది అదే విధంగా అమెరికా స్వాతంత్ర్య పోరాటం కూడా ప్రభావితం చేయడం కాకుండా స్వేచ్ఛ సమానత్వం గురించి లోతుగా ఆలోచింపజేసింది. 13 ఏళ్ల వయసులోనే జ్యోతిరావు మహాత్మ పూలేకు 9 సంవత్సరాల సావిత్రిబాయి తో వివాహం జరిగినది. ఇంకోవైపు ఆయన విద్యాభ్యాసము పూర్తయిన తర్వాత తన కుటుంబ వ్యాపారమైన పూల వ్యాపారమును ప్రారంభించాడు. ఒక సందర్భంలో తన స్నేహితుడి బ్రాహ్మణ కులానికి చెందిన వివాహమునకు 1848 వ సంవత్సరంలో హాజరైనాడు. పూలే మాలి కులానికి చెందిన వ్యక్తి కావడంవల్ల దీనిని జీర్ణించుకోలేని బ్రాహ్మణుల కుల వివక్షకు గురయ్యాడు. ఈ సంఘటన జరిగినప్పటి నుండి కులవ్యక్షకు వ్యతిరేకంగా పోరాడాలని దృఢమైన సంకల్పముతో నిర్ణయించుకున్నాడు. అప్పటినుండి కుల విధానంలో బ్రాహ్మణులను విమర్శించడమే కాకుండా సమాజంలో కొనసాగుతున్న బ్రాహ్మణుల ఆధిపత్యాన్ని వ్యతిరేకించారు. ఆనాటి అంటరాని కులాల జ్ఞాన సంపదకు అందరికీ అవకాశం ఇవ్వకపోవడానికి అభ్యంతరం వ్యక్తం చేశాడు. సమాజంలో సగభాగమున్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని మహాత్మ పూలే భావించాడు. అందువలన స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడు. పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడంలో అంటరాని వారికి కూడా బోధించవలసి రావడంతో ఉపాధ్యాయులు ఎవరు ముందుకు రాకపోవడంతో చివరకు మహాత్మ జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి సహాయంతో పిల్లలకు పాఠాలు బోధించేలా చేశాడు. క్రమంగా ఆదరణ పెరగడంతో 1851-1852 సంవత్సరంలలో మరో రెండు పాఠశాలలు స్థాపించాడు. ఆనాడు సమాజంలో బాల్యవివాహాలు సర్వసాధారణంగా జరిగేవి ముసలివారికి ఇచ్చి పెళ్లిళ్లు చేయడం వల్ల చిన్నతనంలోనే మహిళలు వితంతువుల అయ్యేవారు ఆ రోజుల్లో మళ్లీ వివాహం చేసుకోవడానికి సమాజం అంగీకరించేది కాదు. అందువలన వితంతు పునర్వాహల గురించి ప్రజలలో మహాత్మ పూలే చైతన్యం తీసుకువచ్చాడు తానే స్వయంగా వితంతువులకు వివాహాలు జరిపించాడు. అదేవిధంగా దేశమనే దేహానికి శూద్రులు ప్రాణం రక్తనాళాల లాంటివాళ్ళు అనే వెలుగెత్తి చాటి చెప్పిన మహాత్ముడు జ్యోతిరావు మహాత్మా పూలే అందుకు దళిత బహుజనులు ఆయన ఆలోచన విధానంలో నడుచుకుంటారని ఆశిద్దాం.

డా.. జి. బాలస్వామి
ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్ ,న్యాయవాది.

జగనన్న కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

-ఇంటి పన్నులు పెంపు ఉపసంహారించుకోవాలి. -సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10:
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా పట్టణ వాసులకు రెండు సెంట్లు గ్రామీణ ప్రాంత వాసులకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాల కింద ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి టి. రమేష్ కుమార్ లు డిమాండ్ చేశారు.గురువారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు వి. ఏసు రత్నం లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు పట్టణ గ్రామీణ ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఏడాది అవుతున్న ఇంతవరకు ఇళ్ల స్థలాలు కేటాయించలేదన్నారు.

2014- 2019 మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా టిట్కో ఇళ్లను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టించడం జరిగిందన్నారు, 70 శాతం 100 శాతం పూర్తయిన ఇల్లు ఉన్నాయని, కొంతమంది లబ్ధిదారులు ఇళ్లలో చేరడం జరిగిందని, ఇంకా చాలా మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను కేటాయినచ్చలేదన్నారు. లబ్ధిదారులకు మాత్రం బ్యాంకుల నుండి అప్పులు కట్టాలని నోటీసులు పంపిస్తున్నారన్నారు. నంద్యాల పట్టణంలోని ఎస్ ఆర్ బి సి, వైయస్సార్ నగర్ లో కట్టించిన టిడ్కో ఇళ్లలో ఇప్పటికే కొంతమంది నివాసం ఉంటున్నారన్నారు. అయినా నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు లేక అసలు అల్లాడిపోతున్నారని తక్షణమే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే జగనన్న కాలనీలకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ఇలా నిర్మాణాలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇంటి పన్ను పెంచిన పెంచితే గగ్గోలు పెట్టిన తెలుగుదేశం ప్రభుత్వం , మేము అధికారం లోకి వస్తే పెంచిన ఇంటి పన్నులను సమీక్షిస్తమాన్న చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ప్రజల పైన భారలు మోపుతున్నాడని ఇంటి పన్నులు పెంచనని చెప్పుతూనే ప్రజల పైన 15 శాతం ఇంటి పనులు పెంచారని విమర్శించారు. ఆస్తుల విలువ ఆధారంగా కాకుండా అద్దెల ప్రాతిపదికన ఇంటి పనులు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలి.

-అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 10:
నంద్యాల జిల్లాలో మాదకద్రవ్యాల సమూల నియంత్రణకు అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సహకరించి పటిష్ట చర్యలు తీసుకోవాలని నేడు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్.యుగంధర్ బాబు ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ కమిటీ తో నిర్వహించి సమావేశంలో అధికారులకు కొన్ని సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిసాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు.
మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలలోని విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు ఒక కమిటీని ఏర్పాటు చేసి అది ప్రణాళికాబద్ధంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని...గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న మెడికల్ దుకాణాలున్నాయని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని కమిటీలోని వైద్య అధికారులకు డ్రగ్స్ కంట్రోల్ వారికి తెలియజేశారు.జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాలకు బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుండి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం వుందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా మాదకద్రవ్యాలు వినియోగించిన లేదా విక్రయించిన, రవాణా చేసిన అటువంటి వారి సమాచారం వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయండి మీ వివరాలు గొప్పవ్యంగా ఉంచడం జరుగుతుంది.

వినూత్న పద్ధతిలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు.

-మెడికల్ క్యాంపుకు వచ్చిన వారికి రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కొరకు సైన్ బోర్డ్స్ ఏర్పాటు.

-జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా .

ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 10:
నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణంలోని నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వినూత్న పద్ధతిలో సుమారు 250 మందికిపైగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ సైన్ బోర్డ్స్ ద్వారా, ట్రాఫిక్ నిబంధనలు ఉన్న పోస్టర్ల ద్వారా రోడ్డు భద్రత ,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ఓమ్ని హాస్పిటల్ మరియు రాయలసీమ ఎక్స్ ప్రెస్ వే మరియు పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నంద్యాల పట్టణ కేంద్రంలోని ఆర్కె ఫంక్షన్ హాల్ నందు నంద్యాల పట్టణంలోని ఆటో డ్రైవర్లకు,లారీ యూనియన్ కు సంబంధించిన డ్రైవర్లకు మరియు వివిధ స్కూల్ బస్సులు ఆటోల డ్రైవర్లకు, పోలీస్ సిబ్బందికి ఇతరులకు ఉచితంగా వైద్య పరీక్షలు బిపి ,షుగర్ ,ఈసీజీ, 2డి ఈ కో ,కంటి చూపుకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది.
ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడానికి ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించి డ్రైవర్లకు అవగాహన కల్పించడంతోపాటు వారి ఆరోగ్య పరిస్థితి కూడా బాగుండే విధంగా డ్రైవర్లు చూసుకోవాలని తద్వారా రోడ్డు ప్రమాదాల నియంత్రణ వీలవుతుందని, ముఖ్యంగా కంటి చూపుకు సంబంధించిన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలని తెలియజేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,

అత్యాశకు వెళ్లి ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను చేరవేయడం ద్వారా ప్రమాదాల బారిన పడవద్దని సూచనలు చేశారు.

డ్రైవర్లు అతివేగంగా తమ వాహనాలను నడపవద్దు.
స్కూల్ పిల్లలని చేరవేసే ఆటో డ్రైవర్లు మరియు బస్సు డ్రైవర్లపై చాలా బాధ్యత ఉంటుందని ఎట్టి పరిస్థితులలో అతివేగంగా అజాగ్రత్తగా వెళ్లకూడదని మరియు కంటి చూపుకు సంబంధించిన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవాలి.గతంతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు అవగాహన కార్యక్రమాలు చేయడం వలన తగ్గాయి. లారీ డ్రైవర్లు తమ వాహనాలను ఇతర వాహనాలకు ఆటంకం కలిగించకుండా రోడ్డు పక్కన ఆపుకోవాలని తద్వారా ప్రమాదాలు నివారించవచ్చని తెలియజేశారు.
దేశవ్యాప్తంగా హైవేలలో ప్రయాణించేటప్పుడు సహాయం కొరకు మరియు ఏదైనా రోడ్డుప్రమాదం జరిగినప్పుడు సహాయం కొరకు వెంటనే 1033 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చు.వైద్య శిబిరానికి వచ్చిన

డ్రైవర్లకు ప్రమాదం జరిగి షాక్ కు గురైన వ్యక్తులకు సి పి ఆర్ ఎలా చేయాలో కూడా డాక్టర్ల ద్వారా డెమో చూపించడం జరిగింది.కావున ప్రతి ఒక్కరూ పై సూచనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా గారు, ఓమ్ని హాస్పిటల్ , పుష్పగిరి హాస్పిటల్ డాక్టర్లు వారి వైద్య బృందం, రాయలసీమ ఎక్స్ ప్రెస్ వే అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేద్దాము.

ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 10:
పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళలకు మహిళా ఐక్య వేదిక పిలుపునివ్వటం జరిగింది. కర్నూలు జిల్లా బి.క్యాంపు నందలి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో మహిళా ఐక్య వేదిక ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించటం జరిగినది. ఈ సమావేశానికి మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన ప్రజల ఆరాధ్యదైవాలు మహాత్మా జ్యోతిభాపూలే, డాక్టరు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహిళా ఐక్య వేదిక అన్ని మండల కార్యాలయాలల్లో పూలే అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని వారు తెలిపారు.

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్

నంద్యాలలో మెరుపు దాడులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి నంద్యాల జిల్లా పర్యటనలో భాగంగా రాజశ్రీ జిల్లా కలెక్టర్ నంద్యాల వారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గత రెండు రోజులనుండి (09.04.2025 మరియు 10.04.2025 తేదీలలో) బనగానపల్లె పట్టణం లోని కస్తూర్బా బాలికల ఉర్దూ రెసిడెన్షియల్ పాఠశాలలోని వంటశాలను తనిఖీ చేసి, మెనూను పరిశీలించారు. మరియు ఎస్సీ బాలికల వసతి గృహం, బి.సి బాలికల వసతి గృహాలను తనిఖీ చేసి కూరగాయలు, బియ్యం, కంది పప్పు తదితర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అలాగే హాస్టల్ లో జరుగుతున్న ఆభివృద్ధి పనులు, మరమత్తు పనులను పరిశీలించారు. మరియు నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లోని మోడల్ స్కూల్ ను తనిఖీ చేసి భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి నియమ నిభంధనల ప్రకారం విధ్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అంధించాలని సంబందిత ప్రిన్సిపాల్ కు సూచించడమైనది. అదే విధంగా నంద్యాల పట్టణంలోని దేవనగర్ లో వున్న ఎస్సీ హాస్టల్ -1 ను సందర్శించి తనిఖీ చేసి భోజన నాణ్యత మరియు మెనూను సక్రమంగా పాటిస్తున్నారా అని హాస్టల్ నందలి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బనగానపల్లె నియోజకవర్గం మరియు నంద్యాల

పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలను తనిఖీ చేసి కూరగాయలు, బియ్యం, కంది పప్పు తదితర వస్తువుల నాణ్యతను పరిశీలించారు. తదుపరి ఆయన మాట్లాడుతూ వసతి గృహాలలో మెనూ విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా 9490551117 అనే నెంబరుకు వాట్సాప్ చేసి సమాచారం అందజేయాలని సూచించడమైనది. నాణ్యమైన భోజనం అందించి మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని సంబంధిత అధికారులను కోరడమైనది. ఆయన వెంట సివిల్ సప్లై అధికారులు, ఇన్‌ఛార్జ్ డీఎస్ఓ బి. రాజు, ఏ ఎస్ ఓ జె. రవి బాబు, ఉప-తహశీల్దార్ కె.యల్.వి.ప్రసాద్ రావు మరియు లీగల్ మెట్రోలజీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల శానిటేషన్ కార్మికులు సెక్యూరిటీ గార్డ్స్ ల సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10:
నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ గార్ల సమస్యలు పరిష్కరించాలి వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో నంద్యాల మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి కి శానిటేషన్ సెక్యూరిటీ కార్మికులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి %జ%.బాల వెంకట్ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ఎన్ చెన్నయ్య నువ్వు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో పరిశుద్ధ కార్మికులుగా 19 మంది మాత్రమే పని చేస్తున్నారని దాదాపు ఒక్కొక్క బ్లాక్ కు 10 రూములు ఉన్నాయి బాత్రూంలో లెట్రిన్ లో శుభ్రం చేయటానికి చాలా ఇబ్బంది పడుతున్నారని కాబట్టి వెంటనే కార్మికుల సంఖ్యను పెంచాలని అలాగే సెక్యూరిటీ గాడ్స్ సంబంధించి ఎం ఓ యు ప్రకారం వేతనం ఇవ్వాలని కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ స్లిప్పులు ఏ నెల ఆ నెల ఇవ్వాలని కార్మికులపై అక్రమ తొలగింపులు అక్రమ వేధింపులు వారించాలని కార్మికులకు సక్రమంగా బ్లౌజులు ఫినాయిల్ సబ్బులు కొరకలు కొబ్బరి నూనె లాంటివి ఇవ్వాలని శానిటేషన్ సెక్యూరిటీ గార్డ్స్ సంబంధించి యూనిఫామ్ షూస్ రెండు జతలు ఇవ్వాలని అలాగే వేతనాలు నెల నెల వచ్చేలా చూడాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్మికులకు జ్యోతి అంజలి శిరీష ఉమాదేవి లక్ష్మీదేవి అమ్మమ్మ అన్న నమస్తే అన్నమ్మ లతోపాటు శానిటేషన్ కార్మికులు సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సౌకర్యాలు అందించండి.

-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 10:
ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సహకార అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సహకార సమన్వయ అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సహకార అధికారి వెంకటసుబ్బయ్య. నాబార్డ్ డి ?డిఎ సుబ్బారెడ్డి . జిల్లా పంచాయతీ అధికారి జమీవుల్లా, మత్స్యశాఖ అధికారి రాఘవరెడ్డి, పశుసంవర్ధక అధికారి గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 56 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు గాను 51 సంఘాలలో కంప్యూటీకరణ పూర్తి అయిందని రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు సహకార అధికారులు, కో-ఆపరేటివ్ బ్యాంక్ అధికారులు సహకరించాలని ఆదేశించారు. మిగిలిన ఐదు పరపతి సంఘాలు వారం రోజులలో కంప్యూటీకరణ పూర్తి చేసి స్వాధీనం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను సూచించారు. ఆరు పరపతి సంఘాలకు సంబంధించిన గోడౌన్లను వరల్డ్ లార్జెస్ట్ గ్రైన్ స్టోరేజ్ యూనిట్ గా మార్పు చేసేందుకు కమిటీ సభ్యులు అంగీకరించారని కలెక్టర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా స్వాధీనం చేసిన 56 వ్యవసాయ పరపతి సంఘాలను రైతులకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులు భద్రపరచుకోవడానికి బస్తాకు నాలుగు రూపాయలు చొప్పున రుసుము చెల్లించేలా గతంలో నిర్ణయించిన మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తద్వారా రైతులకు మేలు చేయడంతో పాటు సహకార సంఘాలు కూడా లాభాల బాటలో నడుస్తాయని కరెక్ట్ తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ నాటికి రైతులకు వినియోగపడే విధంగా తీసుకొని వస్తే రైతాంగానికి మేలు చేసిన వారమవుతామని కలెక్టర్ తెలిపారు. పరపతి సంఘాలకు రోడ్డు సౌకర్యం లేని జాబితాను తనకు ఇవ్వాలని జిల్లా సహకార అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఇకనుండి ఈ పరపతి సంఘాలలో మాన్యువల్ గా కాకుండా ఆన్లైన్లో ద్వారా లావాదేవీలు జరగాలని కలెక్టర్ సూచించారు. పరపతి సంఘాల ద్వారా డ్రోన్ ల కొనుగోలుకు రుణాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

అంజనేయస్వామి కృపతో మార్క్ శంకర్ ఇంటికి వచ్చేశాడు: చిరంజీవి

హైదరాబాద్, ఏప్రిల్ 10 ఆంధ్ర ప్రగతి : సింగపూర్ స్కూల్‌లోని తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఆరోగ్యంపై మెగాస్టార్ చిరంజీవి తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. గురువారం సింగపూర్‌లో చిరంజీవి మాట్లాడుతూ.. మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడన్నారు. అయితే బాబు ఇంకా కోలుకావాల్సి ఉందని పేర్కొన్నారు.మా కులదైవం అంజనేయస్వామి దయతో.. కృపతో త్వరలోనే కోలుకొని పూర్తి ఆరోగ్యవంతుడు అవుతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ మాములుగా ఎప్పటిలాగే బాబు ఉంటాడన్నారు. శుక్రవారం..అంటే ఏప్రిల్ 11వ తేదీ హనుమన్ జయంతి అని ఈ సందర్భంగా చిరంజీవి గుర్తు చేశారు. ఆ స్వామి ఓ పెద్ద ప్రమాదం నుంచి, ఓ విషాదం నుంచి ఆ పసి బిడ్డని కాపాడి మాకు అండగా నిలిచాడని అన్నారు.మార్క్ శంకర్ కోలుకోవాలని.. వివిధ ప్రాంతాల్లోని పలు ఊళ్లలో.. ఆ బిడ్డ కోసం ప్రార్థనలు చేస్తున్నారని.. ఆశీస్సులు అందజేస్తున్నారని చెప్పారు. ఇలా తమ కుటు-ంబానికి అండగా నిలబడి.. వారందరికి నా తరఫున, తమ్ముడు పవన్ కల్యాణ్ తరఫున, మా కుటు-ంబం యావన్మంది తరఫున మీ అందరికీ ధన్యవాదాలు తెలియచేస్తున్నామని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. సింగపూర్‌లో పవన్ కుమారుడు మార్క్ శంకర్ చదువుతోన్న స్కూల్‌లో అగ్నిప్రమాదం చోటు- చేసుకుందంటూ సమాచారం అందింది. ఈ ప్రమాదంలో అతడికి కి కాళ్లు, చేతులకు గాయాలైనట్లు పవన్ కళ్యాణ్‌కు సమాచారం అందింది.దీంతో ఆయన సింగపూర్ వెళ్లాలని నిర్ణయించారు. ఆ క్రమంలో పెద్ద సోదరుడు చిరంజీవి దంపతులుతోపాటు- పవన్ కల్యాణ్ సింగపూర్ బయలుదేరి వెళ్లిన సంగతి తెలిసిందే.

విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా

తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10:
వ్యవసాయ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి, వై.వి.మురళి కృష్ణ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కమిషనర్ వారి కార్యాలయము నుండి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఏస్.శ్రీనివాసాచార్యులు , వ్యవసాయ అధికారి జే.శివ రామకృష్ణ , సహాయ వ్యవసాయ సంచాలకులు నంద్యాల, దార రాజశేఖర్ మరియు మండల వ్యవసాయ అధికారి నంద్యాల, ఇ.ప్రసాద రావు కలిసి మండలములో గల ప్రతి విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడము జరిగినది. ఈ కార్యక్రమములో బాగంగా శ్రావణ లక్ష్మి సీడ్స్, వినాయక అగ్రో ఇండస్ట్రీస్, హారినాథ్ క్రాప్ జనిసిస్, భవ్య సీడ్స్, బబ్బూరి ఆగ్రో ఇండస్ట్రీస్, శ్రీ వెంకటేశ్వర సీడ్స్, శ్రీ శ్రీ భారతీ సీడ్స్, న్యూ వెంకటేశ్వర సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేవలము వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే ప్రాసెసింగ్ చేయాలని, అలాగే విత్తన శుద్ధి చేసే ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణా మండలి నుండి అనుమతులు పొంది వుండాలని తెలియజేశారు. కార్యక్రమము లో బాగంగా శ్రావణ లక్ష్మి సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రం లో 11 లాట్ లలో, హరినాథ్ క్రాప్ జనిసిస్ లో-06, భవ్య సీడ్స్ విత్తన శుద్ధి కేంద్రంలో 8 , బబ్బూరి ఆగ్రో ఇండస్ట్రీస్ లో-08 , శ్రీ వెంకటేశ్వర సీడ్స్ లో 12, భారతీ సీడ్స్ నందు 14 లాట్లలో హెచ్ టి కాటన్ (హెర్బిసైడ్ టోలరెంట్) స్ట్రిప్ టెస్ట్ నిర్వహించారు ఇందులో హెచ్టి నెగెటివ్ వచ్చినది. ప్రతి ఒక్క విత్తన శుద్ధి కేంద్రం యొక్క యజమాని విత్తన శద్ధి కేంద్రానికి సంబంధించిన అన్ని రిజిస్టర్లు నిర్వహించాలని తెలియచేసారు. తదుపరి విత్తన రిటైల్ దుఖానాల నందు తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించి ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే వారిపై విత్తన చట్టము 1966 మరియు విత్తన నియంత్రణ క్రమము 1983 ప్రకారము చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుల నియామకంపై చైర్మన్ క్లారిటీ

ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో నియమించే ప్రసక్తే ఉండదన్న చైర్మన్ అబ్దుల్ అజీజ్

అమరావతిఏప్రిల్ 10ఆంధ్ర ప్రగతి :-
ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో నియమిస్తారనే ప్రచారాన్ని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఖండించారు. విజయవాడలోని వక్ఫ్ బోర్డు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన దీనిపై స్పష్టతనిచ్చారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులను నియమించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదివరకే స్పష్టత ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.వక్ఫ్ బోర్డు నుంచి వచ్చే ప్రతి రూపాయి పేద ముస్లింలకు చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన అని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఆస్తులను మూడేళ్లకు మించి లీజుకు ఇవ్వాలంటే బోర్డు సమ్మతితో పాటు ముతవల్లీ, ప్రభుత్వం అంగీకారం కూడా తప్పనిసరి అని ఆయన తెలిపారు.వక్ఫ్ బోర్డుకు చెందిన వేల ఎకరాలు నిరుపయోగంగా ఉన్నాయని ఆయన అన్నారు. 30 వేల ఎకరాలను లీజుకు ఇచ్చి తద్వారా ఆదాయం పెంచి ముస్లింల అభివృద్ధికి వినియోగించాలనేది తమ ఆలోచన అని ఆయన చెప్పారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు బోర్డులో తీర్మానం చేసి ఆసక్తి కనబరిచే వారిని ఆహ్వానించామని తెలిపారు. ఈ విషయాన్ని మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లామని ఆయన వెల్లడించారు.

విద్యార్థినీలు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలి

విద్యాలయం పరిసరాలను, తరగతి గదుల్లో పరిశుభ్రతను పాటించాలి -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు ఏప్రిల్ 10ఆంధ్ర ప్రగతి
విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకాంక్షించారు.గురువారం సి.బెలగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులతో సంభాషించారు.. స్నాక్స్ ఏమిచ్చారు , భోజనం రుచిగా ఉంటోందా, మీలో ఎంతమంది ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో స్థిరపడాలను కుంటున్నారు, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు%ొ%.బాగా చదువుకోవాలని, ఉన్నత స్థానానికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు అండగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.. తరగతి గదుల్లో పుస్తకాలు అస్తవ్యస్థంగా ఉండడంతో, ఒకచోటకు చేర్చి తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ క్లాస్ టీచర్ ను ఆదేశించారు. అదే విధంగా భోజనాలకు సంబంధించిన మెనూ ను తరగతి గదుల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. తరగతి గదుల్లో వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలని, ఫ్యాన్ లను మరమ్మతులు వెంటనే చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు..అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలించారు.. మెనూ ప్రకారమే ఆహార పదార్థాలను చేస్తున్నారా? గ్యాస్ పొయ్యి ఉపయోగిస్తున్నారా ? నెలకి ఎన్ని సిలిండర్లు ఉపయోగిస్తున్నారు అని కలెక్టర్ వంట చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు%ొ%మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ సూచించారు. అయోడిన్ సాల్ట్ ఉపయోగించకుండా రాక్ సాల్ట్ ను ఉపయోగిస్తూ ఉండడాన్ని గమనించి ఎందుకు రాక్ సాల్ట్ ఉపయోగిస్తున్నారని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆరా తీశారు.. ఉపాధ్యాయులు స్పందిస్తూ కాంట్రాక్టర్ లు ఇదే ఇస్తున్నారని కలెక్టర్ కి వివరించగా, అయోడిన్ సాల్ట్ ను మాత్రమే ఇవ్వాలని, ప్రస్తుతం ఇస్తున్న సాల్ట్ ను టెస్ట్ చేయించాలని కలెక్టర్ కర్నూల్ ఆర్డీఓ ను ఆదేశించారు.విద్యాలయానికి ఎంట్రీ అయ్యే వద్ద మెట్లు పగిలిపోయి ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేయించకుండా అలాగే ఉంటే పిల్లలు కింద పడే అవకాశం ఉందని, వెంటనే ఎంట్రీ వద్ద మెట్లను మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. అదే విధంగా పాఠశాల ఆవరణంలో ఉన్న బోర్ ఉన్న ప్రదేశంలో పరిశుభ్రత లేదని, పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా స్కూల్ కు వెళ్ళే రోడ్ మట్టి రోడ్డు కావడంతో, రోడ్డు మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సి. బెలగల్ ఎంపిడిఓ రాణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 11 ఏప్రిల్ 2025

మెగా జాబ్ మేళా ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10:
గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.
ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , బొమ్మల సత్రం నందు నిర్వహించిన మెగా జాబ్ మేళాలను ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ, పిడి డిఆర్డిఏ శ్రీధర్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సోమశివారెడ్డి, సీఈఓ వేణుగోపాల్, డి ఎస్ డి ఓ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గారు పాల్గొని మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 14 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 589 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రివర్యులు నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ నంద్యాలలో మెగా జాబు మేళా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా గొప్ప విషయమని చాలా కంపెనీలు మన నంద్యాల జిల్లాలో ఉన్నాయని వారికి కావాల్సిన స్కిల్స్ ఉంటే కంపెనీవారు జాబ్ అవకాశం కల్పిస్తారన్నారు . చదువుకునేటప్పుడు ఒక ఆశయంతో చదువుకోవాలని చెడుదారులు పట్టకూడదని తల్లిదండ్రులకు , సమాజానికి మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. చదువు పరంగా నంద్యాల జిల్లాలో చాలా స్కూల్స్ , కాలేజెస్ ఉన్నాయని ఎవరూ చదువును ఆపకూడదని అన్నారు .. అందరూ చదవాలనేదే ప్రభుత్వ ఆశయమని .. అలాగే చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. మెగా జాబ్ మేళ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఉద్యోగం పొందడానికి ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు

కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న లక్ష్మీనరసింహ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 10:
గత రెండు రోజులుగా గుజరాత్ రాష్ట్రంలోని అమ్మదబాదులో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఆధ్వర్యంలో ప్లీనరీ జరిగింది. ఈ సమావేశంలో పలు విషయాలపై ఏడు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశానికి నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు మరియు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు శ్రీ జంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ గారు హాజరు కావడం జరిగింది. అత్యంత కీలకమైన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు మంత్రులు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు దాదాపు 2000 మంది సభ్యులను కా ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఏవైతే తీర్మానాలు చేశారో వాటి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు రాజ్యాంగం, సామాజిక న్యాయం మరియు ప్రజల సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ నిబద్ధత జె లక్ష్మీ నరసింహ యాదవ్ నంద్యాల డిసిసి యొక్క న్యాయ్-పాత్ తీర్మానంతో సమలేఖనం (న్యాయం-పరిష్కారం-అంకితభావం-పోరాటం) మార్గంలో న్యాయం, ప్రజాస్వామ్యం మరియు భారత రాజ్యాంగం పట్ల మా అచంచలమైన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఏప్రిల్ 9, 2025న జరిగిన ఏఐసీసీసమావేశంలో ఆమోదించబడిన తీర్మానంతో నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (దృఢంగా పోరాటపటిమతో ఉంది. రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలు, సామాజిక న్యాయాన్ని అణగదొక్కే ప్రయత్నాలు మరియు మన ప్రజాస్వామ్య సమాఖ్య నిర్మాణాన్ని బెదిరించే అధికార కేంద్రీకరణకు వ్యతిరేకంగా జాతీయ నాయకత్వం యొక్క తీవ్ర వ్యతిరేకతను మేము, నంద్యాల కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలం ప్రతిధ్వనిస్తాము. మేము ప్రజల పక్షాన, ప్రజల కోసం, మరియు ప్రజలతో - ముఖ్యంగా వెనుకబడిన, అణగారిన మరియు అణగారిన వర్గాలతో నిలబడతాము.

1.రాజ్యాంగాన్ని పరిరక్షించడం
'ఒకే దేశం, ఒకే ఎన్నిక' మరియు జమ్మూ %ఁ% కాశ్మీర్ కు రాష్ట్ర హోదా నిరాకరించడం వంటి చర్యలతో సహా రాజ్యాంగాన్ని మార్చడానికి లేదా బలహీనపరచడానికి చేసే ఏవైనా ప్రయత్నాలను మేము ఖండిస్తున్నాము. రాజ్యాంగ విలువలను సమర్థిస్తామని మరియు 140 కోట్ల మంది భారతీయుల హక్కులను కాపాడతామని మేము ప్రతిజ్ఞ చేస్తున్నాము.
2.సామాజిక న్యాయం పట్ల నిబద్ధత
పండిట్ నెహ్రూ నుండి డాక్టర్ మన్మోహన్ సింగ్ వరకు కాంగ్రెస్ వారసత్వాన్ని అనుసరించి, మేము ఓ బి సి లకు రిజర్వేషన్లకు మద్దతు ఇస్తున్నాము మరియు సంక్షేమం మరియు ప్రాతినిధ్యం యొక్క న్యాయమైన పంపిణీని నిర్ధారించడానికి దేశవ్యాప్తంగా కుల గణనను డిమాండ్ చేస్తున్నాము.
3.మణిపూర్ ప్రజలు ,అన్ని అణగారిన రాష్ట్రాలకు మద్దతు
మణిపూర్ ప్రజలతో మేము సంఘీభావం వ్యక్తం చేస్తున్నాము మరియు బాధలు మరియు హింసను పరిష్కరించడంలో బిజెపి ప్రభుత్వ నిష్క్రియాత్మకత మరియు వైఫల్యాన్ని ఖండిస్తున్నాము.
4.విద్య -ఉపాధి
జాతీయ విద్యా విధానం యొక్క ఏకపక్ష విధింపును మేము వ్యతిరేకిస్తున్నాము. నంద్యాల కాంగ్రెస్ స్వేచ్ఛా ఆలోచన మరియు సమ్మిళిత విద్యకు మద్దతు ఇస్తుంది మరియు పెరుగుతున్న నిరుద్యోగం మరియు ద్రవ్యోల్బణంపై తక్షణ దృష్టి పెట్టాలని పిలుపునిస్తుంది.
5.స్వాతంత్ర్యంతో న్యాయ జవాబుదారీతనం
న్యాయ పవిత్రతను దెబ్బతీసే ఇటీవలి సంఘటనలు ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. స్వాతంత్ర్యం మరియు పారదర్శకతను నిర్ధారించే న్యాయ సంస్కరణలను మేము డిమాండ్ చేస్తున్నాము. న్యాయాన్ని పునరుద్ధరించడానికి, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి మరియు రాజ్యాంగాన్ని రక్షించడానికి ఈ ఉద్యమంలో చేతులు కలపాలని నంద్యాల పౌరులకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో నిలిచింది మరియు మేము ఈ వారసత్వాన్ని గర్వంగా, ధైర్యంగా మరియు నిబద్ధతతో కొనసాగిస్తాము.

వాల్మీకులను రెచ్చగొట్టవద్దు

-ఎంవీఆర్పీఎస్ నేత పులికొండన్న

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10: వాల్మీకులు ప్రశాంత జీవనం కోరుకుంటున్నారని,ఆ ప్రశాంతతను చెడగొట్టవద్దని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న వాల్మీకి వ్యతిరేకశక్తులకు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం అత్యవసరంగా నంద్యాల వాల్మీకి కార్యాలయంలో ముక్యులతో సమావేశం నిర్వహించి కర్నూల్ లో కంప్యూటర్ షాప్ ను నిర్వహిస్తున్న వాల్మీకి సేవాసమితి నాయకుడు పెద్దయ్యను కేవలం కారు పార్కింగ్ విషయానికే అతను సమాధానం చెబుతున్నా కులం పేరుతో దూసిస్తూ షాప్ లోకి చొరబడి దాడిచేసేందుకు ప్రయత్నిస్తూ,రేపు 10 గంటలకు ముక్కలు ముక్కలుగా నరుకుతామని బెదిరించి వెళ్లిన రాజశేఖర్ రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,సుబ్బయ్య తదితరులను వెంటనే అదుపులోకి తీసుకొని కటినంగా శిక్షించాలని కర్నూల్ డిఐజి,ఎస్పీ, 3 టౌన్ సీఐ కి పులికొండన్న విజ్ఞప్తి చేశారు. వాల్మీకులు ప్రశాంతంగా ఉండాలని,గొడవలకు దూరంగా ఉండాలని ఒక ప్రక్క మేము మా వాళ్లకు విజ్ఞప్తి చేస్తుంటే వాల్మీకి వ్యతిరేక శక్తులు కావాలనే రెచ్చగొడుతున్నారని కనుక రౌడీ మూకలను ప్రభుత్వం,అధికారులు అదుపు చెయ్యాలని,ఇలానే చూసి చూడనట్లు వ్యవహరిస్తే శాంతిభద్రతల సమస్య వచ్చే అవకాశం ఉందని ఎంవీఆర్పీఎస్ అధికారప్రతినిది మదుగోపాల్,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు,న్యాయ సలహాదారులు సుబ్బారాయుడు,శ్రీశైలం నియోజకవర్గ నేత రమణ,శంకర్, రాయలసీమ యువజన నేత రాజునాయుడు,రాష్ట్ర కార్యదర్శి జయరామ్,మదుగోపాల్ లు అభిప్రాయపడ్డారు. అందుకే ప్రభుత్వం రౌడీలకు సరైన శిక్ష విధించాలని కోరారు.

డా.జి.బాలస్వామి కి 53 వ జన్మదినజన్మదిన శుభాకాంక్షలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10:

నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొండజూటూరు గ్రామంలో అతి పేద కుటుంబంలో 10-04-1972 వ సంవత్సరంలో జన్మించారు. ఆయన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. అన్ని సామాజిక ఉద్యమాలతో సంబంధం ఉన్న వ్యక్తి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల కోసం, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కోసం, ఉద్యమాలు అనేక నిర్వహించారు, అక్కడనే ఉన్నత డిగ్రీలు పొందారు మరియు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్ర విభాగం నందు 27-10-2016 వ సంవత్సరంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని పొందారు. అదేవిధంగా యూనివర్సిటీ నందు జరిగిన 18 వ స్నాతకోత్సవంలో గురువారం రోజున 07-12-2017 డాక్టరేట్ డిగ్రీ ని పొందారు. ఆయన 2007 వ సంవత్సరంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ నిర్వహించిన రీసెట్ పరీక్ష విభాగం నందు అర్హత సంపాదించి న్యాయ శాస్త్రంలో తన పి.హెచ్డి రిజిస్ట్రేషన్ చేసుకుని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ యూనివర్సిటీ అప్పటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆర్.జి.బి భగవత్ కుమార్ పర్యవేక్షణలో తనపరిశోధన కొనసాగించారు. ఆయన పీహెచ్డీ అంశం "ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లాలో గిరిజనుల సామాజిక న్యాయపరమైన విద్యాభివృద్ధి ఒక పరిశీలన" అనే అంశంపై పరిశోధన చేయడం జరిగింది. వివిధ జాతీయ అంతర్జాతీయ జర్నల్స్లో వివిధ అంశాల పైన 15 వ్యాసాలు ప్రచురితమైనవి. అదేవిధంగా రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో ఏర్పాటుచేసిన జాతీయ అంతర్జాతీయ సెమినార్లలో 39 పేపర్లు ప్రజెంట్ చేయడం జరిగింది. జాతీయ తెలుగు దినపత్రికలలో, యూనివర్సిటీ మ్యాగ్జైన్లో, వివిధ పత్రికలలో సామాజిక అంశాల పైన నేటికీ 150 వ్యాసాలు పైన వ్రాయడం జరిగింది. ఆయన సేవలు ఈ సమాజానికి మరింత ఉపయోగపడాలని ఆయనకు నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను.

స్వాతంత్ర్య సమరయోధుల, శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం.

-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 10:

ఏప్రిల్ 10 స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ మొర్రార్జీ దేశాయ్ వర్ధంతి మరియు హెూమియోపతి పితామహుడు శామ్యూల్ హనిమన్ జయంతి సందర్భంగా,డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు మొర్రార్జీ దేశాయ్ వర్ధంతి సందర్భంగా మరియు హెూమియోపతి పితామహుడు శామ్యూల్ హనిమన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. 1)శ్రీ మొర్రార్జీ దేశాయ్ గుజరాత్ రాష్ట్రంలో బల్సార్ జిల్లా మగదేవా గ్రామంలో 29-02-1896 లో జన్మించారు. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులు మన మాజీ ప్రధాన మంత్రిగా పని చేసిన మహనీయులు. సివిల్ సర్వీస్ లో పనిచేసి 1930లో బ్రిటిష్ వ్యతిరేక ఉద్యమంలో చేరి గాంధీజీ అనుచరుడుగా స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక సార్లు జైలు జీవితం గడిపారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మన భారత ప్రభుత్వంలో అనేక పదవులు అలంకరించి సేవలందించారు. మన భారత ప్రభుత్వం భారతరత్న ఇచ్చి గౌరవించింది. ఈయన 1995 ఏప్రిల్ 10న స్వర్గస్థులైనారు. మన దేశం కోసం అహర్నిశలు కష్టపడి మనకు స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. 2) హెూమియోపతి పితామహుడు శామ్యూల్ హనిమన్ 10-4-1755 న జన్మించారు. ఈయన జర్మనీకి చెందిన వైద్యుడు. వైద్య చరిత్రలో ప్రత్యామ్నాయ వైద్యమైన హెూమియో విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడు. అమూల్యమైన హెూమియో వైద్య విధానాన్ని భవిష్యత్ తరాలకు అందించడం కోసం తమ శరీరానే ప్రయోగశాలలుగా చేసుకొని మందులను తమపైనే ప్రయోగించుకొని రుజువుపరచి గ్రంథస్తం చేసిన డాక్టర్ హనిమన్, ఆయన శిష్యులను మానవజాతి ఎన్నటికీ మరువదు. డాక్టర్ హనిమన్ తన 88 వ ఏట 1843 జులై 2 వ తేదీన తుదిశ్వాస వదిలారు. సమాజానికి సేవలు అందించిన మహనీయులను అనుక్షణం స్మరించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

శ్రీ సుంకులమ్మ దేవాలయం హుండీ లెక్కింపు.

-గత సంవత్సరం అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి

-ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 10:

నంద్యాల సుంకులమ్మ వీధిలో ఉన్న శ్రీ సుంకుల పరమేశ్వరీ దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు.
దేవాలయం కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ హుండీ తెరిచి లెక్కింపు ప్రారంభించారు. హుండీ ఆదాయం ఒక లక్ష తొంభై రెండు వేల మూడు వందల ఎభై రూపాయల వచ్చినది, దేవస్థానం బ్యాంకు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని, ప్రత్యేక పూజలు, శ్రీరామనవమి, శివరాత్రి కళ్యాణోత్సవాలు నిర్వహించే నిమిత్తం ఆలయం పక్కన ప్రత్యేక మండపం తో పాటు నిర్మించామని, నూతన ధ్వజ స్తంభాల ప్రతిష్ఠాపన, ఆలయం పైన నూతన రాతి విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా నంద్యాల పట్టణ సుంకులమ్మ భక్తుల సహాయ సహకారాలతో మరిన్ని ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమం కార్యదర్శి చిమ్మా నాగన్న పర్యవేక్షణలో జరిగా, సంయుక్త కార్యదర్శి బైర్గాం మురళి, సహ కోశాధికారి బి.వి.ఎన్.ప్రసాద్,సభ్యులు పొన్న పాటి పుల్లయ్య,బైర్గాం సురేష్, ఓజా ప్రసాద్, బైర్గాం మనోజ్, బైర్గాం కళ్యాణ్, ఓజా గురు స్వామి, పాయకట్టు హేమంత్, కసర్ల సురేంద్ర, పొన్నపాటి మధు, ఓజా శేషు, పరమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కులరాజకీయం ప్రమాదం!

ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:
కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం దమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు

చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోడీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్దంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకోతకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్ధికోసం పోరాడుతున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను. ఆదివాసీలను వారి కులాల పేరుతో ఆధునిక సమాజానికి దూరం చేయరాదు. ప్రజల్లో ఐక్యతకు మాత్రమే మనమంతా పనిచేయాలని గుర్తిస్తే మంచిది.

ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు పెంచాలి

న్యూఢిల్లీ,ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:
ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి

చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమీ సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి. చాలామంది రైతులు, కౌలుదారులు బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తీసుకుంటే తడిసి మోపెడవుతుంది. ఈ సమస్యలను అధిగమించి రైతుకు అండగా ఉండాల్సిన ప్రభుత్వాలు రుణామాఫీ ప్రకటించి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహకాలు పెంచాలి. అలాగే పండిన పంటలను ఎగుమతులకు ప్రోత్సాహం ఇవ్వాలి. అప్పుడే మనకు కూడా విదేవీ మారకం పెరగగలదు.

నేడు ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

నేడు కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు హాజరు

కడప,ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:
ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కల్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు- సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కల్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరపున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు..కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు- వస్త్రాలతో పాటు- ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

పవన్ కల్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదు

పవన్ కల్యాణ్ పై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు..

ఆయన ఉపముఖ్యమంత్రి కావడం ఏపీ ప్రజల దురదృష్టమన్న కవిత

వైసీపీ తప్ప అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని విమర్శ

ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. దురదృష్టవశాత్తూ ఆయన ఏపీకి ఉపముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఏపీలో వైసీపీతో మినహా అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. పవన్ నిజానికి సీరియస్ పొలిటీషియన్ కాదని, ఆయన వ్యాఖ్యలను అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రజలు హిందీ నేర్చుకోవాలన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఎలా స్పందిస్తారని అడిగిన ప్రశ్నకు కవిత ఈ వ్యాఖ్యలు చేశారు.రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో

పూర్తిగా వామపక్ష భావజాలంతో కనిపించిన పవన్ కల్యాణ్.. ప్రస్తుతం బీజేపీతో అంటకాగుతున్నారని కవిత విమర్శించారు. పార్టీ పెట్టిన 15 ఏళ్లకు ఎమ్మెల్యేగా ఎన్నికై అనుకోకుండా ఉప ముఖ్యమంత్రి అయ్యారని, అది ఏపీ ప్రజల దురదృష్టమని అన్నారు. చెగువేరాను ఆదర్శంగా తీసుకున్నట్లు ప్రకటించిన పవన్ ప్రారంభంలో సీపీఐ, సీపీఎంతో పొత్తు పెట్టుకున్నారని గుర్తు చేశారు. ఆ తర్వాత లెఫ్ట్ భావజాలం విడిచి హిందుత్వం వైపు మొగ్గు చూపారని, బీజేపీతో పొత్తు పెట్టుకున్నాక ఆయన ప్రవర్తనలో మార్పు వచ్చిందని అన్నారు. హిందుత్వం మీద ఆయనకు ఇప్పుడు అతిభక్తి పెరిగిపోయిందని పేర్కొన్నారు. ఆయన చేసే ప్రకటనల్లో ఒకదానికొకటి పొంతన ఉండదని ఎద్దేవా చేశారు. రేపు తమిళనాడుకు వెళ్లి హిందీ ఇంపోజ్ చేయబోమని చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని ఎమ్మెల్సీ కవిత చెప్పారు.

ఓదార్పులతో మళ్లీ జగన రాజకీయం

రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం -పోలీసులను తిట్టి విమర్శలపాలు

అమరావతి,ఏప్రిల్10ఆంధ్ర ప్రగతి:
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై

ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్‌రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజలు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నిలవాలి. గెలవాలంటే ప్రజలను ఓదార్చాలి. అందుకే రాప్తాడు పర్యటనలో డ్రామాలకు తెరలేపారు. నానా హంగామా సృష్టించారు. ఓదార్పుగా కాకుండా తన రాజకీయ దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై నోరు పారేసుకున్నారు. వారిని అనరాని భాషలో తిట్టారు. దీనికి ఓ మాజీ సిఎంగా సిగ్గుపడాలి. విమర్శలకు సమాధానం చెప్పాలి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 11 ఏప్రిల్ 2025

ఒలింపిక్స్‌లో క్రికెట్

ప్రపంచ క్రీడా సంబురమైన ఒలింపిక్స్‌లో ఎన్నో రకాల గేమ్స్ ఉన్నాయి. అయితే ఎంతో పాపులారిటీ, క్రేజ్ కలిగిన క్రికెట్ మాత్రం విశ్వక్రీడల్లో కనిపించదు. దీంతో ఒలింపిక్స్‌లో జెంటిల్మన్ గేమ్ ఉంటే అదిరిపోతుందని చాలా మంది స్పోర్ట్స్ లవర్స్ కోరుకున్నారు. ఎట్టకేలకు ఆ కల నెరవేరనుంది. లాస్ ఏంజిల్స్ ఆతిథ్యం ఇవ్వనున్న ఒలింపిక్స్-2028లో క్రికెట్‌ను చేరుస్తున్నారు. అయితే ఇక్కడే ఓ ట్విస్ట్ ఇచ్చింది అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం (ఐవోసీ). మెగా టోర్నమెంట్‌లో ఆడే జట్ల విషయంలో మెలిక పెట్టింది. మరి.. ఐవోసీ తాజా ప్రకటనలో ఏం చెప్పిందో ఇప్పుడు చూద్దాం.. 128 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్ భాగం కానుంది. మెన్స్‌తో పాటు విమెన్స్ టీమ్స్ కూడా లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్-2028లో పోటీపడనున్నాయి. ఇద్దరికీ వేర్వేరు ఈవెంట్స్ నిర్వహిస్తారు. అయితే కేవలం ఆరేసి జట్లు మాత్రమే పాల్గొంటాయని స్పష్టం చేసింది ఐవోసీ. పురుషుల ఈవెంట్స్‌లో 6 జట్లు, మహిళల ఈవెంట్స్‌లో 6 జట్లు మెడల్స్ కోసం పోటీపడతాయని క్లారిటీ ఇచ్చింది. మొత్తంగా ప్రతి ఈవెంట్‌లో 90 మంది చొప్పున ఆటగాళ్లు పాల్గొంటారని తెలిపింది. టీ20 ఫార్మాట్‌లో మ్యాచులు నిర్వహిస్తామని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం పేర్కొంది.

పాక్‌కు ఝలక్

ఒలింపిక్స్‌లో పాల్గొనే జట్లు, ఆటగాళ్లు, ఫార్మాట్ తదితర విషయాలపై క్లారిటీ ఇచ్చిన ఐవోసీ.. క్వాలిఫికేషన్ గురించి మాత్రం స్పష్టత ఇవ్వలేదు. మెగా టోర్నమెంట్‌కు ఇంకా చాలా టైమ్ ఉంది. కాబట్టి ఆ వివరాలు తదుపరి వెల్లడించే అవకాశం ఉంది. అయితే టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తున్నందున యూఎస్ఏ జట్టు ఎలాగూ నేరుగా అర్హత సాధిస్తుంది. దీంతో మిగిలిన 5 జట్లు ఏవో తేలాల్సి ఉంది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-5లో ఉన్న జట్లే క్వాలిఫై అవుతాయని వినిపిస్తోంది. అదే నిజమైతే 7వ ర్యాంక్‌లో ఉన్న దాయాది పాకిస్థాన్‌కు ఒలింపిక్స్ చాన్స్ మిస్ అవడం ఖాయం. కాగా, వచ్చే ఒలింపిక్స్‌లో క్రికెట్‌తో పాటు బేస్‌బాల్/సాఫ్ట్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోస్ (సిక్సెస్), స్క్వాష్ లాంటి ఇతర ఆటల్ని కొత్తగా చేర్చారు.

రషీద్ ఖాన్ నో లుక్ షాట్..

యశస్వి జైస్వాల్ అద్భుతమైన క్యాచ్

ఐపీఎల్ 2025 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ తలపడ్డాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో ఆల్‌రౌండర్ రషీద్ ఖాన్ తన వంతు పాత్ర పోషించాడు. 7వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన రషీద్.. మొత్తంగా చివర్లో 4 బంతులు ఎదుర్కొని ఒక సిక్స్, ఒక ఫోర్‌తో 12 పరుగులు చేశాడు. ఆ రెండు బౌండరీలు అతడు రాయల్స్ బౌలర్ తుషార్ దేశ్‌పాండే ఓవర్‌లో కొట్టడం గమనార్హం. కానీ అదే ఓవర్ 6వ బంతికి రషీద్ ఓ చిత్రవిచిత్రమైన షాట్ కొట్టేందుకు ప్రయత్నించి.. ఊహించని విధంగా అవుట్ అయ్యాడు. రషీద్ నో లుక్ షాట్ అతడికి బౌండరీ తెచ్చిపెడుతుందని అనుకుంటే.. యశ్వసి జైస్వాల్ అద్భుతమైన డైవింగ్ క్యాచ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాగా, ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 217 పరుగులు చేయగా.. టార్గెట్ చేధించే క్రమంలో రాజస్థాన్ రాయల్స్ 159 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల భారీ తేడాతో విజయం సాధించడమే కాదు.. టోర్నీలో వరుసగా నాలుగో విజయాన్ని అందుకుని పాయింట్ల పట్టికలో టాప్‌లో నిలిచింది.

ధోని విషయంలో అలాగే మాట్లాడతా..

రాయుడు సంచలన వ్యాఖ్యలు

టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశాడు. సోషల్ మీడియా వేదికగా తన మీద వస్తున్న విమర్శలు, ట్రోలింగ్‌పై అతడు ఘాటుగా రియాక్ట్ అయ్యాడు. ఎవ్వరేం అనుకున్నా.. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు, మహేంద్ర సింగ్ ధోనీకి తన మద్దతు ఇలాగే కొనసాగుతుందని అతడు స్పష్టం చేశాడు. ధోని విషయంలో తాను ఇలాగే మాట్లాడతానని క్లారిటీ ఇచ్చాడు. తాను మాహీకి ఫ్యాన్‌నని, ఇప్పుడు కూడా అభిమానం అలాగే ఉందని.. ఎప్పటికీ అతడికి ఫ్యాన్‌గానే ఉంటానని రాయుడు కుండబద్దలు కొట్టాడు. ధోనీకి మద్దతు విషయంలో తాను వెనక్కి తగ్గేది లేదన్నాడు రాయుడు. ఎవరేం అనుకుంటున్నారో తాను పట్టించుకోనని చెప్పుకొచ్చాడు. ఎవరేం అనుకున్నా తనకు పోయేదేం లేదని.. తాను 1 పర్సెంట్ కూడా పట్టించుకోనన్నాడు వెటరన్ బ్యాటర్. కాబట్టి తనపై ట్రోలింగ్ కోసం డబ్బులు ఖర్చులు చేయడం మానేయాలని.. దానికి బదులు ఆ డబ్బుల్ని అభాగ్యులకు ఇచ్చి సాయం చేయాలని సూచించాడు. కాగా, ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడాడు రాయుడు. సీఎస్‌కేకు ఆడుతూ రిటైర్ అయ్యాడు. ఆ తర్వాత కూడా ఆ టీమ్‌కు, ధోనీకి ఎప్పుడూ సపోర్ట్‌గా ఉంటూ వచ్చాడు. అయితే సోషల్ మీడియా వేదికగా యాంటీ సీఎస్‌కే, యాంటీ ధోని ఫ్యాన్స్ రాయుడ్ని టార్గెట్ చేసుకొని ట్రోలింగ్‌కు దిగడం.. దానికి అతడు ఎప్పటికప్పుడు కౌంటర్ ఇవ్వడం లాంటివి ఈ సీజన్‌లో ఎక్కువయ్యాయి. ఈ క్రమంలోనే మరోమారు ట్రోలర్స్‌కు కౌంటర్ ఇచ్చాడు రాయుడు.

ఆసియా ఛాంపియన్‌షిప్ సింధు ఔట్

యమగుచి చేతిలో సింధు ఓటమి

2025 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ షట్లర్ పివి సింధుకు నిరాశ ఎదురైంది. తొలి మ్యాచ్‌లో నెగ్గిన సింధుకు హెూరాహెూరీగా సాగిన రెండో రౌండ్‌లో పరాజయం ఎదురైంది. ఆమె జపాన్‌కు చెందిన యమగుచి చేతిలో 12-21, 21-16, 16-21 తేడాతో ఓడింది. తాజా ఓటమితో సింధు ఆసియా ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. జపాన్‌కు చెందిన యమగుచితో సింధు గురువారం రెండో రౌండ్‌లో ఢీ కొట్టింది. ఈ మ్యాచ్‌లో తొలి నుంచి ఆధిపత్యం ప్రదర్శించి యమగుచి సింధుపై మొదటి సెట్‌లో భారీ తేడా 12-21తో నెగ్గింది. ఇక రెండో సెట్‌లో సింధు కమ్‌బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి సవాల్ విసురుతూ చురుగ్గా ఆడింది. ఫలితంగా రెండో సెట్‌ను సింధు 21-16తో దక్కించుకుంది. దీంతో ఫలితం కోసం మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. డూ ఆర్ డై సెట్‌లో సింధు ప్రత్యర్థికి గట్టిగానే బదులిచ్చింది. హెూరాహెూరీగా సాగిన ఈ సెట్‌లో సింధు ఆఖర్లో పట్టు కోల్పోయింది. చివర్లో యమగుచి 16-24 తేడాతో నెగ్గి మ్యాచ్ సొంతం చేసుకుంది. దీంతో సింధు టోర్నీ నుంచి నిష్క్రమించింది.

ఢిల్లీ ఘన విజయం

ఆర్సీబీతో మ్యాచ్..

తాజా ఐపీఎల్ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ వరుసగా నాలుగోసారి జయకేతనం ఎగురవేసింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన డీసీ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో, ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 163 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఫిల్ సాల్ట్ (24 బంతుల్లో 37 పరుగులు), విరాట్ కోహ్లీ (19 బంతుల్లో 28 పరుగులు) మంచి ఆరంభాన్నే ఇచ్చినా వారి నిష్క్రమణతో ఆర్సీబీ పతనం ప్రారంభమైంది. మిడిల్ ఓవర్స్‌లో బ్యాట్స్‌మన్ తడబడటంతో ఆర్సీబీ ఓటమి ఖరారైంది. రజత్ పటీదార్ (25), కృనాల్ పాండ్య (18) ఓ మోస్తరు ప్రయత్నం చేశారు. ఢిల్లీ బౌలర్లలో విప్రాజ్ నిగమ్ 2, కుల్‌దీప్ యాదవ్ 2, ముఖేశ్ కుమార్, మోహిత్ శర్మ చెరో వికెట్ పడగొట్టారు.

%లక్ష్య ఛేదనలో డీసీ అదరగొట్టింది. 17.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి ఆర్సీబీ లక్ష్యాన్ని ఛేదించింది. 53 బంతుల్లో 7 ఫోర్లు, 6 సెక్సులతో విరుచుకుపడిన కేఎల్ రాహుల్ 93 పరుగులతో అజేయంగా నిలిచాడు. జట్టుకు విజయాన్ని అందించాడు. 38 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన స్టబ్స్ కూడా రాణించాడు. ఇన్నింగ్స్ మొదట్లో వరుసగా వికెట్లు పడటంతో ఢిల్లీ క్యాపిటల్స్ కూడా తడబడ్డారు. 89 పరుగులకే మూడు వికెట్లు నష్టపోయి ఇబ్బందుల్లో పడ్డ సమయంలో రంగంలోకి దిగిన కేఎల్ రాహుల్ కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు. ఆర్సీబీ బౌలర్లు భువనేశ్వర్ కుమార్ రెండు, యశ్ దయాల్ సుయాశ్ శర్మ చెరో ఒక వికెట్ తీసుకున్నారు.

కోహ్లీ అద్భుతం..

ఐపీఎల్ చరిత్రలో కొత్త రికార్డు

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సరికొత్త రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో వెయ్యి బౌండరీలు సాధించిన తొలి ఆటగాడిగా గుర్తింపు సొంతం చేసుకున్నాడు. డీసీతో ప్రస్తుతం బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో రెండు బౌండరీలు సాధించి ఈ రికార్డు నెలకొల్పాడు. 920 బౌండరీలతో శిఖర్ ధవన్ రెండో స్థానంలో నిలవగా 899 ఐపీఎల్ బౌండరీలు బాదిన డేవిడ్ వార్నర్ మూడో స్థానంలో నిలిచాడు. ఇక ఐపీఎల్‌లో 8 వేల పైచిలుకు పరుగులు చేసిన విరాట్ టాప్ స్కోరర్లలో ఒకడిగా నిలిచిన విషయం తెలిసిందికాగా, తాజాగా జరుగుతున్న మ్యాచులో ఆర్సీబీ అభిమానులను నిరాశే ఎదురైంది. ఢిల్లీ పేసర్ల ధాటికి ఆర్సీబీ తొలి ఒవర్లలోనే ఏకంగా మూడు వికెట్లు కోల్పోయింది. పవర్ ప్లే ముగిసే సమయానికి ఆర్సీబీ స్కోరు 64గా నిలిచింది. అయితే, దూడుకుగా ఆడేందుకు ప్రయత్నించిన కోహ్లీ విప్రోజ్ నిగమ్ వేసిన ఏడో ఓవర్‌లో చివరి బంతికి షాట్ కొట్టబోయి స్టార్క్‌కు క్యాచ్ ఇచ్చాడు. మొదట్లో ఫిల్ సాల్ట్ దూకుడుగా ఆడినా 37 రనౌట్ కావడం ఆర్సీబీకి అతిపెద్ద షాక్‌గా చెప్పొచ్చు.

'విశ్వంభర' నుంచి మెగా అప్‌డేట్..
ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్ ఫిక్స్!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'విశ్వంభర'. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్‌ను ఏప్రిల్ 12న విడుదల చేయనున్నట్లు చిత్రం యూనిట్ ప్రకటించింది. 'రామ రామ' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా బాల హనుమాన్‌లతో చిరు ఉన్న కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు.

యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి బాణీలు అందిస్తున్నారు. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తోంది. ఇక గతేడాది దసరా కానుకగా 'విశ్వంభర' టీజర్ విడుదల కాగా... మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. త్వరలో విడుదల తేదీని కూడా ప్రకటిస్తారని సమాచారం.

కలెక్టర్ అవ్వాలనుకున్నా

డాక్టర్ కాబోయ్ యాక్టర్లు అయిన వాళ్లు చాలా మంది ఉన్నారు. కొంత మంది డాక్టర్లు అయి యాక్టర్ అయితే? మరికొంత మంది యాక్టర్లు అయిన తర్వాత డాక్టర్లు అయ్యారు. హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టుల లిస్ట్ తీస్తే చాలా పెద్దదే ఉంటుంది. సాధారణంగా హీరోయిన్లు అంటే మోడలింగ్ నుంచే ఎక్కువగా వస్తుంటారు. కానీ ఇప్పుడు మోడలింగ్ తో పనిలేకుండానే హీరోయిన్లగా మారిపోతున్నారు. సోషల్ మీడియాలో అందుబాటులోకి వచ్చిన తర్వాత అందులో ఇన్ ఫ్లూయోన్సర్ గా మారితే చాలు డైరెక్టర్ కి నచ్చితే పిలిచి హీరోయిన్ చేస్తున్నారు. ఒక్క సినిమా హిట్ వాళ్ల జీవితాన్నే మార్చేస్తుంది. తాజాగా కలెక్టర్ కాబోయ్ హీరోయిన్ అయిందన్న విషయంలో రాశీఖన్నా విషయంలో మాత్రం చాలా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 'ఊహలు గుస గుసలాడే' చిత్రంతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు కొన్నాళ్ల పాటు తిరుగు లేకుండా అవకాశాలు బాగానే అందకుంది. వాటిలో సక్సెస్ లు చూస్తే పెద్దగా కనిపించవు. రాశీ గొప్ప పెర్ఫార్మర్ కాదు. కానీ అందం.. అభినయంతోనే రాశీకి ఇండస్ట్రీ అవకాశాలిచ్చింది. కానీ ఆ ఛాన్సులను సక్సెస్ లుగా మార్చుకోలేక పోయింది. దీంతో కోలీవుడ్ కి టర్నింగ్ తీసుకుంది. అక్కడ నుంచి ఇప్పుడు బాలీవుడ్ లో కొనసాగుతుంది. ప్రస్తుతం కోలీవుడ్ ...బాలీవుడ్ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ సినిమాలు చేస్తోంది. అయితే డాక్టర్ వృత్తిపై మక్కువతో సినిమాను తాను చాలా చులకనగా చూసినట్లు తెలిపింది.ఐఏఎస్ అవ్వాలని కలలుకన్నాను. బాగా చదివాను. ఈ క్రమంలోనే నటన అంటే అభద్రతా భావాన్ని ఏర్పరుచుకున్నాను. నటనను చాలా చిన్నగా చూసాను. ఎవరూ సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి వస్తే ఎన్నో సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. చూసే విధానం వేరుగా ఉంటుంది. అందుకే అలా భావించానమో. కానీ ఇదంతా తప్పు అని తర్వాత తెలుసుకున్నాను. ఎన్ని సవాళ్లు ఎదుర్కుంటే? అంతగా రాటు దేలుతాం. ఆ అనుభవం జీవితంలో పైకి ఎదగడానికి ఎంతో దోహద పడుతుందని తెలిపింది.

కుంచకో బోబన్.

ఆ కారణంతో ఇండస్ట్రీలోకి
రాకూడదనుకున్నా

ఇటీవల రిలీజై ఆడియన్స్ ను మెప్పించిన మలయాళ మూవీ ఆఫీసర్ ఆన్ డ్యూటీ. ఆ సినిమాతో ఆడియన్స్ ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్నారు మలయాళ నటుడు కుంచకో బోబన్. రీసెంట్ గా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని అందులో తన కెరీర్ గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించారు. యాక్టర్ గా ఇండస్ట్రీలో కుటుంబ వారసత్వాన్ని కంటిన్యూ చేయడం ఎంతో సంతోషంగా ఉందని చెప్తున్న కుంచకో బోబన్, తమ ఫ్యామిలీ 1949 నుంచి సినీ రంగంలో రాణిస్తోందని, కేరళలో మొదటి స్టూడియో ఏర్పాటు చేసిన వ్యక్తి తన తాతయ్యేనని, తన తండ్రి కూడా చైల్డ్ ఆర్టిస్టుగా, డైరెక్టర్ గా, ప్రొడ్యూసర్‌గా ఎన్నో సినిమాలు చేశారని ఆయన తెలిపారు. వరుస ఫ్లాపుల వల్ల తమ కుటుంబం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని, ఫైనాన్షియల్ సమస్యల వల్ల ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని, దాంతో తనకు సినీ ఇండస్ట్రీపై అసహ్యం వచ్చిందని, తమకు వచ్చిన ప్రాబ్లమ్స్ అన్నింటికీనీ ఇండస్ట్రీనే కారణమనుకుని పరిశ్రమను నిందించేవాడినని, ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాలని ఎప్పుడూ అనుకోలేదని ఆయన తెలిపారు. తాను ఒకటి అనుకుంటే విధి మరోలా రాసిందని, యాక్టర్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి కెరీర్లో ఎన్నో లవ్, ఫ్యామిలీ సినిమాలు చేసి ఆడియన్స్ ఆదరాభిమానాలు సొంతం చేసుకున్నట్టు కుంచకో తెలిపారు. ఇక ఆఫీసన్ ఆన్ డ్యూటీ సినిమా గురించి మాట్లాడుతూ ఆ సినిమా తనకెంతో స్పెషల్ అని, ఆ సినిమాలో పోలీసాఫీసర్ గా నటించడం తనకెంతో సంతోషాన్నిచ్చిందని ఆయన వెల్లడించారు. కరీర్ స్టార్టింగ్ లో తాను కేవలం లవ్ ఎంటర్టైనర్స్ మాత్రమే చేయడం వల్ల అలాంటి సినిమాల్లోనే యాక్ట్ చేస్తాననుకున్నారని, దాంతో చేసేదేం లేక కెరీర్ నుంచి కొంత కాలం బ్రేక్ తీసుకుని, ఆ తర్వాత డిఫరెంట్ రోల్స్ సెలెక్ట్ చేసుకుంటూ ముందుకెళ్లినట్టు ఆయన తెలిపారు. తన కెరీర్లో మొదటిగా స్కూల్ బస్ సినిమా కోసం పోలీస్ పాత్రలో నటించానని ఆ సినిమా తనకు మంచి పేరుని తెచ్చిపెట్టిందని కుంచకో బోబన్ తెలిపారు.

సంపూర్ణేశ 'సోదరా'
ఈ నెల 25వ తేదీన విడుదల

చూడటానికి సంపూర్ణేశ్ బాబు చాలా సింపుల్ గా కనిపిస్తాడు. కానీ తెరపైకి వస్తే ఆయనను పట్టుకోవడం చాలా కష్టం. కమెడియన్ గా .. కామెడీ హీరోగా మంచి క్రేజ్ ఉన్నప్పటికీ తన సొంత ఊర్లో ఎప్పటిలా గడపడానికే ఆయన ప్రాధాన్యతనిస్తూ ఉంటాడు. చకచకా సినిమాలు చేసేసి గబగబా నాలుగు రాళ్లు సంపాదించాలనే ఆరాటం .. ఆత్రుత ఆయనలో మనకి కనిపించదు. అలాంటి సంపూకి 'కొబ్బరిమట్ట' తరువాత హిట్ పడలేదనే చెప్పాలి. సాధారణంగా హీరోగా ఒకటి రెండు ఫ్లాపులు పడగానే, ఎవరైనా సరే కంగారుపడిపోయి కమెడియన్ గా వెనక్కి వచ్చేయడానికి ప్రయత్నం చేస్తారు. అలాంటి ఒక ఆదుర్దా కూడా మనకి సంపూలో కనిపించదు. అలాంటి సంపూకి ఈ మధ్య కాస్త గ్యాప్ వచ్చింది. అనుకున్న సినిమాలు ప్రమోషన్స్ స్థాయిలో ఆగిపోవడమే అందుకు కారణమని సంపూ నిజాయితీగా చెబుతూ వెళుతున్నాడు. అలాంటి ఆయన తాజా చిత్రంగా ప్రేక్షకులను పలకరించడానికి 'సోదరా' సినిమా సిద్ధమవుతోంది. ఈ నెల 25వ తేదీన ఈ సినిమా విడుదల కానుంది. అన్నదమ్ముల ఎమోషన్స్ చుట్టూ తిరిగే కథ ఇది. ఇంతవరకూ సంపూ సినిమాలన్నీ కూడా టైటిల్ దగ్గర నుంచే కామెడీని టచ్ చేస్తూ వచ్చాయి. కానీ అందుకు భిన్నంగా ఈ సారి ఆయన 'సోదరా' అనే ఒక సాదాసీదా టైటిల్ తో .. తన ఇమేజ్ కి భిన్నమైన ఎమోషన్స్ వైపు నుంచి వస్తున్నాడు. ఈ సినిమాతో సంపూ హవా మళ్లీ జోరందుకుంటుందేమో చూడాలి మరి.

యాంకర్ ప్రదీప్ కొత్త సినిమా
టికెట్ లాంచ్ చేసిన రామ్ చరణ్

ప్రముఖ నటుడు రామ్ చరణ్ తాజాగా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' చిత్రానికి సంబంధించిన బిగ్ టికెట్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను చిత్ర బృందం సోషల్ మీడియాలో పంచుకుంది.యాంకర్ ప్రదీప్ మాచిరాజు హీరోగా రూపొందిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సినిమా బిగ్ టికెట్ ఆవిష్కరణ కార్యక్రమానికి రామ్ చరణ్ హాజరుకావడం పట్ల చిత్ర బృందం సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది.

ఎవరీ సాయి అభ్యంకర్.. ?
అల్లు అర్జున్, అట్లీ మ్యూజిక్

ఇండస్ట్రీలో ఒక్క ఛాన్స్ వల్ల జీవితమే మారిపోతుంది. అలాంటి అదృష్టం కలిసొచ్చింది 20 ఏళ్ల యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్‌కు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్‌కి మ్యూజిక్ ఇవ్వనున్నాడని బలమైన టాక్ వినిపిస్తోంది. అఫీషియల్ క్లారిటీ రాకపోయినా అట్లీ మనసు మొత్తం అతనిపైనే ఉన్నట్లు తెలుస్తోంది. ఇక AA22 వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ పాన్ వరల్డ్ సినిమా బడ్జెట్ దాదాపు రూ.600 కోట్ల దాకా ఉండొచ్చని టాక్.

అలాంటి ప్రాజెక్ట్‌లో ఇప్పటి వరకు ఒక్క సినిమా కూడా పూర్తి చేయని సాయి అభ్యంకర్‌కు అవకాశం వస్తుండడం నిజంగా సెన్సేషనల్. ఈ యువకుడి గురించి గూగుల్‌లో వెతికితే బహుశా ఒక్క సినిమా వివరాలు కూడా కనిపించకపోవచ్చు. కానీ యూట్యూబ్‌లో మాత్రం మ్యూజిక్ సింగిల్స్ రూపంలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నాడు. 2024లో విడుదలైన 'కట్చి సేరి' అనే తమిళ మ్యూజిక్ వీడియోకి సాయి కంపోజ్ చేసిన ట్యూన్ 220 మిలియన్ వ్యూస్ దాటింది.ఆ తర్వాత వచ్చిన 'ఆశ' అనే సాంగ్ అయితే 245 మిలియన్ వ్యూస్ సాధించింది. అదే సమయంలో మీనాక్షి చౌదరి నటించిన 'సితిరా పుతిరి' అనే మ్యూజిక్ సింగిల్‌కి కూడా మ్యూజిక్ సాయి అభ్యంకర్‌దే. సాయి అభ్యంకర్‌కి సంగీతం పట్ల ఆసక్తి చిన్నప్పటి నుంచే ఉంది. ఎందుకంటే అతడి తండ్రి టిప్పు ప్లేబ్యాక్ సింగర్.

చిరుత (యమహా యమ్మ), జులాయి(చక్కని బైక్ ఉంది), నువ్వు నాకు నచ్చావ్ (ఉన్నమాట చెప్పనీవు) వంటి చిత్రాల్లో టిప్పు పాడిన పాటలు మాస్ లో బాగా హిట్ అయ్యాయి. అలాగే సాయి తల్లి హరిణి కూడా సీనియర్ సింగర్. మణిశర్మ, రెహమాన్ నుంచి తమన్, దేవిశ్రీ ప్రసాద్ వరకు టాప్ మ్యూజిక్ డైరెక్టర్లతో పాటలు పాడిన ఆమె పేరు కూడా గుర్తుండిపోయేలా ఉంది. అలాంటి సంగీత కుటుంబంలో పుట్టిన సాయి అభ్యంకర్‌కు టాలెంట్ వారసత్వంగా వచ్చింది. అయితే బ్యాగ్రౌండ్ ఉన్నప్పటికీ ఒక్క పాట కూడా సినిమా రేంజ్‌లో రిలీజ్ కాకముందే అల్లు అర్జున్, అట్లీ లాంటి ప్రాజెక్ట్‌లలో ఛాన్స్ రావడం వెనక అతని వర్క్ మీద నమ్మకమే అసలు కారణం. ఇప్పటివరకు అనిరుధ్ రవిచందర్ దగ్గర బీజీఎం అసిస్టెంట్‌గా పని చేసిన సాయి.. దేవర, కూలీ వంటి చిత్రాలకు బ్యాక్గ్రౌండ్ స్కోర్‌లో వర్క్ చేశాడు. ఈ అనుభవమే అతనికి నెట్‌వర్క్‌ను తెచ్చిపెట్టింది. టెక్నికల్ నాలెడ్జ్‌లో అతని పట్టు ఉన్నందునే అతడిని భారీ బడ్జెట్ AA22 సినిమాకు ఎంపిక చేసినట్టు తెలుస్తోంది.

లేటెస్ట్ గా అందిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా లారెన్స్ హీరోగా వస్తున్న 'బెంజ్' సినిమాకు కూడా సాయి అభ్యంకర్‌నే సంగీత దర్శకుడిగా తీసుకున్నారు. అంతేకాదు సూర్య, ఆర్జే బాలాజీ కాంబోలో రూపొందే సినిమాతో పాటు ప్రదీప్ రంగనాథన్ మమితా బైజు సినిమా కూడా అతడి ఖాతాలో ఉంది. ఇంకా చిన్న వయసులోనే ఇన్ని ప్రాజెక్టులు అగ్ర దర్శకుల చేతిలో రావడం అనేది ఎంత పెద్ద అవకాశం అనేది

చెప్పాల్సిన అవసరం లేదు.మొత్తంగా చెప్పాలంటే, సంగీత దర్శకుడిగా ఇండస్ట్రీకి ఒక్క అడుగు కూడా పెట్టకముందే ఈ స్థాయిలో ఛాన్సులు దక్కించుకోవడం అసాధారణం. అందులో %ూూ%22 లాంటి భారీ ప్రాజెక్ట్‌తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వడం అంటే సాయి అభ్యంకర్ మీద ఉన్న నమ్మకం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుంది. ఇప్పుడు ఈ యువ సంగీత దర్శకుడు ఇంతటి అంచనాలను ఎలా నెరవేర్చుతాడో చూడాలి.